


ఏమయినా ఆశయాలు సాధించలేక, మనసులో ఆశలు తీర్చుకోలేక, జీవితంలో పైకి పోవాల్సి తెంచుకో లేక ఎంత మావుల్లాంటి బ్రతుకులతో నిరంతర సమరం సాగించే గుమాస్తాలు పైన్ఫు మూసి సెక్రటేరియట్ బయట పడ్డారు.

శీత కాలం కావటం చేత అయిదయ్యేసరికి పూర్తిగా ప్రొద్దుపోయింది సన్నగా చీకటి పడుతుంది. చిన్నగా చలిగాలి వీస్తుంది సెక్రటేరియట్ ముందున్న నాలుగు రోడ్ల జంక్షను మహా రద్దీగా ఉంది వచ్చీ పోయే బస్సులకీ, కార్లకీ, సైకిళ్ళకీ తోవ చూపించలేక తికమక పడిపోతున్నాడు, ట్రాఫిక్ కానిస్టేబులు.

సుబ్బారావు గుండెల నిండా గాలి పీల్చుకున్నాడు జేబులు తడిమి చిల్లర డబ్బులు లెక్క పెట్టుకున్నాడు సరిగ్గా పదిహేను పైసలే ఉన్నాయి అంతకంటె ఎక్కువ ఉండవని అతనికి బాగా తెలుసు. అయినా అలా చూసుకోవటంలో ఏదో తృప్తి వయస్సుకి డబ్బులు చాలవని తెలిసి కళ్ళకు ఎనికల్పించాలని నిశ్చయించుకున్నాడు నడిచి వెళ్ళటం తనకేమి కొత్తకాదు పదిహేనేళ్ళ తన సర్వీసులో ఎన్నో సార్లు నడిచే ఆఫీసుకి వచ్చాడు. నడిచే ఇంటికి వెళ్ళాడు

ఏరా, శర్మా సరదాగా కబుర్లు చెప్పుకు పోదాం వస్తావా? సుబ్బారావు తనతో ఎక్కువ చనువుగా తిరిగే గుమాస్తా శర్మవేపు తిరిగి అడిగాడు. అతను అలాగే అన్నాడు.

'ఇవాళ బస్సులో వెళ్దామనుకుంటాను...' వస్తామని చెప్పలేక మాట మార్చాడు సుబ్బారావు కొత్తగా చేరి అయి వచ్చిన గుమాస్తా తను సరసనే ఉండటం చూసి

'రాక్ రోజు బస్సులో వెళ్ళాలని లేదండి. నేను కూడా మీతో సరదాగా వస్తాను.' కొత్తగుమాస్తా కూడా తోడయ్యాడు.

ముగ్గురూ తోవ తీశారు.

'సుబ్బారావుగారూ! అన్యాయం. నన్ను వేరుచేస్తున్నారు. నేను మీతో రావటం అభ్యంతరమా?' వాళ్ళకు దగ్గరలోనే ఇప్పటి వరకూ పుస్తకం చదువుకుంటున్న ఓ కుర్ర గుమస్తా కొంటెగా నిలదీశాడు, సుబ్బారావును.

'అయ్యబాబోయ్! నువ్వు కుర్రోడివి మా ముసలాళ్ళతో నీకు కాలక్షేపం ఏమవుతుంది?"

మీ దగ్గర నేర్చుకోవలసింది చాల ఉంది, సుబ్బారావుగారూ! మీరు నన్ను వేరు చేయకండి. నేను కూడా వస్తాను,' అంటూ కుర్ర గుమస్తా కూడ బయలుదేరాడు.

సుబ్బారావు చిన్నగా నవ్వుకున్నాడు తనకు 'కంపెనీ' దొరికినందుకు.

ఆ నలుగురూ మౌనంగా పక్కపక్కనే నడిచి వస్తున్నారు. వాళ్ళలో రకరకాలైన భావాలు ఎవరి ఊహాలు వారివి, ఎవరి ఆలోచనలు వారివి సాధారణంగా గుమస్తాలకి ఆశయాలూ, ఆశలు ఎక్కువే కానీ వాళ్ళ ఆశయాలు, ఆశలు విచ్ఛిన్నతాలకు దయనీయంటంకూడ కద్దే

సుబ్బారావు వారంరోజుల్లో అందబోయే జీతం గురించి లెక్కలు వేస్తున్నాడు. పదిరోజులముందు నుండి లెక్కలువేస్తేగాని అతని బడ్జెటు కుదరదు తన కందిన మూటపది రూపాయలు చిన్నా పెద్దా భాగాలుచేసి పాలవాడికీ నీళ్ళవాడికీ అందరికీ పంచి పెట్టాలి నెల మొదటివారంలో చలి జ్వరం వచ్చినట్లు ఫీలవుతాడు. రెండోవారంలో మామూలుగా ఉన్నా. మూడోవారం నుండి మళ్ళా బడ్జెటు లెక్కలు వేయటం ప్రారంభిస్తాడు. ఏమిటో ఈ గుమస్తాబతుక్కి ఎప్పుడైనా మంచిరోజు వస్తుందో, లేదో? అప్పుడప్పుడు సుబ్బారావు అనుకోవటం మామూలే

కూతురు పెళ్ళికి కట్నం ఎలా పోగు చేయాలా అని ఆలోచిస్తున్నాడు, శర్మ.

కొత్త ఊళ్ళో రోజులు గుర్తుపెట్టుకుంటున్నాడు, కొత్త గుమస్తా

తన ఈడు ఆడపిల్లలకి తెగ పోజులు యిచ్చేస్తున్నాడు, ఉద్యోగంలో చేరి, నెల సర్వీసు చేసిన కుర్ర గుమస్తా.

మౌనంగా నడవటం బోరు అనిపించింది కుర్ర గుమస్తాకి. జేబులోనుండి ఖరీదు అయిన సిగరెట్టు పెట్టె తీసి, తలో సిగరెట్టు పంచి యిచ్చాడు

ఈసారి నలుగురూ సిగరెట్లు కాలుస్తూ. కబుర్లు చెప్పుకుంటున్నారు. ఒకరిమీద మరొకరు ఛలోక్తులు విసురుకుంటున్నారు.

జీవితం మల్లెపువ్వులాంటిదనీ, మంచి గంధంలాంటిదనీ మైదాపిండిలాంటిదనీ, ఏదేదోలా చెబుతనీ పైలాపచ్చీసుగా చెప్పుకుపోతున్నాడు కుర్రగుమస్తా.

'ఏరా శర్మా బాధ్యతలు తెలియనివాడి మాటలు గాలిలో పిండిలా ఉంటవూ ?"

సుబ్బారావు మాటలకు అందరూ నవ్వేశారు.

తన కాలికి ఏదో వస్తువు గట్టిగా తగిలేసరికి, నడుస్తున్న సుబ్బారావు హఠాత్తుగా ఆగిపోయాడు. తర్వాత మిగిలిన ముగ్గురూ యాంత్రికంగా ఆగిపోయారు.

సుబ్బారావు కాలికి అడుగుదూరంలో చిన్న ప్లాస్టిక్ కవరొకటి కనిపించింది ఆత్రంగా అందుకొని లావుగావున్న ఆ కవర్ని అటూయిటూ తిప్పి చూశాడు. ప్రక్కనే ఉన్న లైట్ బటన్ తెరచి కవరులో ఉన్నది డబ్బని తెలుసుకునేసరికి యాధృచ్ఛికంగా సుబ్బారావు ఫాలభాగం స్వేదబిందువులతో తడిసిపోయింది. ప్రక్కనున్న ముగ్గురుకూడాచెప్పాడు.

ఆచోటులో వాళ్ళ నలుగురుతప్ప మరెవరూ లేరు. ఎవరి డబ్బయినా పోయిందని అనటానికి వీల్లేని మెయిన్ రోడ్డది

అదృష్టవంతుడవోయ్ సరదాగా కబుర్లు చెప్పుకు పోదామని బస్సెక్కావుకాదు కొట్టేశావ్ ఛాన్సు" సుబ్బారావు భుజం తట్టాడు శర్మ.

రియల్లీ, యూ ఆర్ ఎ లక్కీ మేన్. మన నలుగురిలో ఆ లక్ మీకే కలిసిరావటం విశేషం' తనకా అదృష్టం కలిసిరానందుకు కొంచెం నీరసంగా

అన్నాడు కొత్త గుమస్తా.

"పాపం ఎవరో దురదృష్టవంతుడు." సుబ్బా రావు ఆ డబ్బుని పోగొట్టుకున్న దురదృష్టవంతుని మీద సానుభూతి చూపించకుండా ఉండలేక పోయాడు.

"వాట్ సార్, వాడు దురదృష్టవంతుడయితేనే మీ రదృష్టవంతులయ్యారు. ఈ అదృష్ట, దురదృష్టాలు అలానే వరదాగా పందాలు వేసుకుని తిరుగుతాయి."

"వెరీగుడ్ రోజులు. మాకు మంచి పార్టీ యివ్వాలండి గురువుగారూ" అప్పుడే ఆలోచించాల్సిన పనిలేదని తేల్చిపారేశాడు, కుర్ర గుమస్తా.

ఆ మాటల్లో కొంచెం నిజం ఉందనిపించింది సుబ్బారావుకి.

మరుక్షణంలో అతని మనసు శంకించింది దొరికిన డబ్బును జేబులో వేసుకోవడం తప్పని పించింది కానీ, ఆ డబ్బు అక్కడే వదిలి తెలివి తక్కువగా ఎవరు వెళ్ళిపోతారు? ఒకవేళ తను విడిచి వెళ్ళితే ఆ దొంగమూకే మరేరంగయ్యకో కనిపిస్తుంది. వెంటనే జేబులో వేసుకుంటాడు.

పాపం డబ్బు పోగొట్టుకున్న అతనెంత బాధ పడుతున్నాడో? అతనెవరో తనకి తెలిసివుంటే వాళ్ళింటికివెళ్ళి ఆ డబ్బు యిచ్చేవాడు.

ఆ కవరులో ఎడ్రసులాంటిదేదైనా ఉంటుందేమోనని చూశాడు సుబ్బారావు. అటువంటిది ఏమీ కనిపించలేదు. డబ్బు పోగొట్టుకున్నవాడు పక్కా దురదృష్టవంతుడనుకున్నాడు.

ఇక ఎక్కువసేపు అక్కడే నిలిచి ఆలోచిస్తుంటే దానికి తోడు ప్రతిఒక్కరూ సంగతేమని అడగవచ్చు విషయం తెలిసిన తర్వాత ఆ డబ్బు మావంటే మావని అందరూ ముందుకు రావొచ్చును ఈ ఊహ కలిగేసరికి. సుబ్బారావు దొరికిన కవర్ని జేబులో పెట్టి ముందుకు దారితీశాడు.

సుబ్బారావు తన మిత్రుల్ని అజంతా హోటల్‌కి తీసుకువెళ్ళాడు.

రెండు మూడు స్వీట్సూ హాట్సూ తీసుకు రమ్మని సప్లయర్‌కి ఆర్డరిచ్చాడు కూల్ డ్రింక్సు కూడా యిప్పించాడు.

పదిహేను రూపాయల బిల్లు చెల్లించి బయట పడ్డారంతా.

ఉద్యోగంలో ప్రవేశించిన తర్వాత తనెప్పుడూ అంత మొత్తం హోటల్‌లో ఖర్చుపెట్టలేదు. దొరికిన సొమ్ము నక ఎంతో సరదాగా ఖర్చుచేయగలిగాడు సుబ్బారావు తృప్తిగా నవ్వుకున్నాడు.

ఎవరో మెరుపు తీగలాంటి అమ్మాయి ఏదో నెంబరు ఒస్సుకుంటుంది. అందమైన ఆ అవకాశాన్ని విడిచిపెట్టకూడదని కుర్ర గుమస్తా — "గురువుగారూ వస్తానండి మా బస్సు వచ్చింది" అంటూ దౌడు తీసి. కండక్టరు ఖాళీ లేదంటున్నా దబాయించి ఎక్కేశాడు.

మరో పది నిమిషాల్లో కొత్త గుమస్తాకూడ తన త్రోవను తను వెళ్ళిపోయాడు.

సుబ్బారావూ, శర్మా మార్కెట్టు జంక్షనుకి వచ్చారు.

"ఓరేయ్ సుబ్బి! జీతం అందగానే తిరిగిచ్చే



# బాధలు

ఉర్దూ: మఖ్దూం మొహియుద్దీన్

తెలుగు: గజ్జల మల్లారెడ్డి

ఆత్మను తాకట్టు పెట్టి
ప్రాణాలను మీదు గట్టి
పద! బాధల రాకాశని
దహయించే వేళయింది!
చేసేదేముంది. కాని
పశ్చాత్తాపం చేసి కళ్ళు
మూసితాను వేదనలను
ఋతుపతి నయనాంచలాల
నల్లని కన్నీటిధారని
మళ్ళీ రమ్మని బులుపుకు
మనవిచేసి సాగనంపు!
ఆ పన్నెల విసనకర్ర
పర్నిన వలపులవలలో
చెప్పుకునేందుకు బాధలు
తప్ప మరేమున్నవి?
బాధలు! వాటికిమందులు
ఈ ధరిత్రిలో దొరుకవు!
పద! పద!!

స్తాను, ఏది రూపాయలివ్వరా' శర్మ నీళ్ళు నమిలాడు.

"అప్పేమిట్రా నీ రెస్ట్రి. తీసుకెళ్ళు." హుషారుగా కవరులో పదిరూపాయలనోటు తీసియిచ్చాడు.

శర్మ గుడ్‌నైట్ చెప్పి సంతోషంగా వెళ్ళి పోయాడు.

రోడ్డుమీదనడుస్తున్న సుబ్బారావు మనసు పన్నీటి జల్లులా చల్లగా ఉంది ఈరోజు తనెవరిమొహం చూశాడోగాని ఏం అదృష్టం జేబులో డబ్బుంటే మనసెంత నిబ్బరంగా ఉంటుందో. తను మొట్ట మొదటిసారిగా తెలుసుకున్నాడు. ఈ నెలలో తన బడ్జెట్టు బండి బోల్తా కొట్టదనుకున్నాడు.

రోడ్డుకి రెండువైపుల బట్టల షాపుల్లోని షోకేసులు' అందంగా మెర్క్యురీలైట్ల వెలుగులో మిలమిల మెరిసిపోతున్నాయి.

వాటిని చూడగానే సుబ్బారావుకి బట్టల్లేక కాలేజికి వెళ్ళనని మారాం చేసే గోపీ చీరల్లేవని చీటికీ మాటికీ చిరుబురు మనే లక్ష్మీ గుర్తుకు వచ్చారు.

అతని మనసులో ఎన్నో ఆలోచనలు పరుగులు తీసి గొందర చేశాయి. దొరికిన డబ్బు గాయకూడ

దని పించింది. తన జీతంలో ఒక పైస కూడ మిగల్చ లేదు. ఆదాయం చేసులేదు. లక్ష్మికి చీరలు కొనలేదు. గోపీకి బట్టలు కుట్టించలేదు వాళ్ళ కోరికలు ఎప్పటికీ నెరవేరవు.

గబ గబా ఓ షాపులో దూరి లక్ష్మికి రెండు చీరలు, గోపీకి మూడు జతల బట్టలు కొన్నాడు. నూటఇరవై రూపాయలు బిల్లు చెల్లించి యింటి దారి పట్టాడు.

'లక్ష్మీ! ... గోపీ! ... మీకేం తెచ్చానో చూడండి!' సుబ్బారావు ఎప్పుడూ పిలవనంత ముద్దుగా భార్యను, కొడుకుని పిలిచాడు.

భర్త అందించిన రెండు చీరలు చూసుకొని లక్ష్మి మురిసి పోయింది. 'ఏం వండోయ్ ఈ రోజు మీకు బోనసు లిచ్చారా?"

"అవన్నీ తర్వాత గోపిగా డెక్కడ? వాణ్ని పిలవ్వోయ్.'

"మీ గారాల తనయుడు అలిగి బజ్జున్నాడు. వాడు నా మాట వింటాడా? ... ఉదయం వాడు బట్టలు కొని పెట్టమంటే మీరేదో అన్నారుగా అందుకే యీ అలక. మీరు బతిమాలితేగాని లేవడు."

'ఒరేయ్ గోపీ! నీకు మూడు జతల బట్టలు తెచ్చాను నచ్చాయో లేవో చూడు? లే లే!' అంటూ సుబ్బారావు మంచమ్మీద పడుకున్న కొడుకును లేపాడు.

గోపీ కళ్లు చింతనిప్పుల్లా ఎర్రగా ఉన్నాయి. ఒళ్ళు సలసలా కాగిపోతుంది భయంగా తండ్రి వేపు చూసి, కళ్లు మూసుకొని దాపుకున్నాడు

'అరెరె ఇదేమిటి? ఒళ్ళు కాలిపోతుంది. జ్వరం వచ్చిందా?' సుబ్బారావు కంగారుపడ్డాడు

"నాన్నా, కాలేజీ జీతం కట్టమని ఉదయం మీ రిచ్చిన నూటయాభై రూపాయలు పోయాయి."

వెక్కి వెక్కి ఏడుస్తూ గోపీ చెప్పేసరికి సుబ్బారావు తలమీద ఎవరో సమ్మెటతో బలంగా కొట్టినట్లయింది.

'ఈరోజు మా కాలేజీ గుమస్తా రాలేదని, రేపు ఫీజు తీసుకురమ్మని ప్రిన్సిపాల్‌గారు చెప్పారు తర్వాత నేను జేబులో డబ్బు పెట్టాను. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి జేబులో డబ్బులేదు. తిరిగి వెళ్ళి తోవంతా వెదికాను. ఎక్కడా దొరక లేదు నాన్నా!"


సుబ్బారావు జేబులో చెయ్యిదూర్చి. తనకు దొరికిన ప్లాస్టిక్ కవరు పైకి లాగాడు అందులో మిగిలివున్న ఒక్క అయిదు రూపాయల కాగితం అతన్ని వెక్కిరించింది.

క్షణంలో సుబ్బారావు హృదయం దావాగ్నితో దహించుకుపోయింది అప్పుడిచ్చిన నూటయాభై రూపాయల్లో అయిదుతప్ప, అన్ని కాగితాలు ఆ పందెల్లో వ్యర్థం అయిపోయాయి అరగంట క్రితం అదృష్టం వరించిందనుకున్న తనను దురదృష్టం యిలా దగ్ధం చేస్తుందని ఊహించలేక పోయాడు.

"వాట్‌సార్ వాడు దురదృష్టవంతుడయితేనే మీ రదృష్టవంతు లయ్యారు. ఈ అదృష్ట దురదృష్టాలు అలాగే సరదా పందాలు వేసుకు తిరుగుతాయి' పక్క గుమాస్తా మాటలు సుబ్బారావు కర్ణపుటాల్ని బేధించాయి

"నాన్నా! ఈ కవరు నాదే. దీంట్లోనే మీరిచ్చిన డబ్బువుంచాను. ఇది మీకు దొరికిందా?' పోయిన కవరును చూడగానే మెరిసి గంతేశాడు. గోపి

నిర్భాగ్యుని అదృష్టం కేవలం నెలపొడుపు లాంటిదని తెలుసుకొన్న సుబ్బారావు నిలువునా వణికిపోతున్నాడని గోపీ కేం తెలుసు? ★




# ఇదీ భారతం

భారతదేశ జనాభాలో ఐదవ వంతు మంది ప్రజలు పూటకు గంజికి కూడా నోచుకొనక దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారు.

* * *

భారతదేశంలోని విదేశీ కంపెనీలు 1965-66 సంవత్సరాల మధ్య 51 కోట్ల 75 లక్షల రూపాయల లాభాన్ని సంపాదించాయి.

* * *

1969 సంవత్సరం జనవరి ఆగస్టు మాసాల మధ్య రు. 5- లక్షల 62 వేల రూపాయల దొంగడబ్బు స్వాధీనం చేసుకోబడింది.

* * *

గుజరాత్‌లోని బనాసకా నియోజకవర్గ ప్రాంతంలో కరువుపనులకు ఖర్చు చేసిన రు 2 కోట్లలో 80 లక్షల రూపాయలను స్వాహా చేశారని జిల్లా పంచాయతీ నియమించిన దర్యాప్తు కమిటీ తెలిపింది.

* * *

బనాసకా జిల్లాలోని వే తాలూకాలో 48 మంది ఆకలి చావులకు గురి లయినారు.

* * *

1969 జూన్-నవంబరు మధ్య కాలంలో ఢిల్లీలో 47 ఖూనీలు జరిగాయి. ఇదే కాలంలో 97 మంది మైనరు బాలికల అపహరణ 26 మంది మహిళలను బలవంతంగా ఎత్తుకపోవడం జరిగింది. 8 సందర్భాలలో కత్తితో పొడవటం జరిగింది,

* * *

తమను మారుమూల ప్రాంతాల్లో నియమించారనే కారణంతో బొంబాయిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే 20 మంది నర్సులు తమ ఉద్యోగాలకు రాజీనామా యిచ్చారు.

* * *

పార్లమెంటు సభ్యుల ప్రయాణ బత్తాలు పెంచడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి సాలీనా రు 78 లక్షల 27 వేల రూపాయలు అదనపు వ్యయం అవుతోంది.

★